GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : సోమవారం- డిసెంబర్ 18-2023 పేజీలు : 3

# బీచ్‌లో స్నానానికి వెళ్లిన ట్రిపుల్ ఐటీ విద్యార్థి మృతి

- నలుగురిని కాపాడిన మెరైన్ పోలీసులు

**టీ మీడియా, డిసెంబర్ 17, అమరావతి :**

సముద్రపు స్నానానికి వెళ్లిన విద్యార్థుల్లో ఒకరు అలలకు కొట్టుకుపోగా మరో నలుగురిని పోలీసులు కాపాడిన ఘటన కృష్ణా జిల్లాలో చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం నూజివీడు ట్రిపుల్ ఐటీ కి చెందిన ఐదుగురు విద్యార్థులు మచిలీపట్నం తాళ్లపాలెం బీచ్‌లో స్నానానికి వెళ్లారు. అదే సమయంలో వచ్చిన పెద్ద అలలకు ఐదుగురు విద్యార్థులు కొట్టుకుపోయారు.

మిగతా 2 లో

వాసులారా మీరు పాలు తాగుతున్నారా.? పరిసర జిల్లాల నుంచి పాలను కొనుగోలు చేస్తున్నారా..! అయితే జాగ్రత్త. కొందరు కేటుగాళ్లు పాలను కల్తీ చేసి విషంగా మారుస్తున్నారు. ఆ కల్తీ పాలతో ప్రాణాల మీదికి తెచ్చుకోకండి. యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్తీ పాలు దందా జోరుగా సాగుతోంది. కొందరు పాల వ్యాపారులు కల్తీ పాలు తయారు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. స్థానికంగా కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ వ్యాపారులపై పోలీసుల వరుస దాడులు జరుగుతున్నప్పటికీ కేటుగాళ్లు అధిక లాభాల కోసం కక్కుర్తి పడి పాలను కల్తీ చేసి అమ్ముతూ ప్రజల ప్రాణాలతో నిత్యం చెలగాటమాడుతున్నారు.



# కల్తీ పాల దందా..



- యాదాద్రి జిల్లా కేంద్రంగా దందా
- 13 చోట్ల తయారీ గుర్తింపు
- ప్రాణాంతక వ్యాధులు.అవ కాశం

**టి మీడియా, డిసెంబర్ 17,హైదరాబాద్:**

రాచకొండ ఎస్ఓటీ పోలీసులు చేస్తున్న దాడుల్లో కల్తీ పాల తయారీ కేంద్రాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కులలో కల్తీ పాలు తయారు చేస్తున్న వలిగొండ పాండు అనే వ్యక్తిని భువనగిరి ఎస్.ఓ.టి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 150 లీటర్ల కల్తీ పాలు, 2 లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్, 8 డోలోఫర్ స్కిమ్డ్ మిల్క్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇదే మండలం గౌస్‌కొండలో కల్తీ పాల వ్యాపారం చేస్తున్న అస్గర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 200 లీటర్స్ కల్తీ పాలు, 100 మిల్లీలీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్, 3 డోలోఫర్ స్కిమ్డ్ మిల్క్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నారు.

**కల్తీ పాల దందా..**

యాదాద్రి జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరు. జిల్లాలో వేలాది కుటుంబాలు పాల ఉత్పత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. వందలాది మంది ఈ పాల వ్యాపారం మీదనే ఆధారపడ్డారు. హైదరాబాద్‌కు అతి సమీపాన ఉండడంతో నిత్యం లక్షలాది లీటర్ల పాలు హైదరాబాద్‌కు ఎగుమతి అవుతున్నాయి. కొందరు కేటుగాళ్లు మాత్రం ఈ పాలను కల్తీ చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో విచ్చలవిడిగా కల్తీపాల తయారీ ప్రధానంగా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్ మండలాల్లో ఈ దందా కొనసాగుతోంది. పౌష్టికాహారాన్ని అందించే స్వచ్ఛమైన పాలను కొందరు కల్తీ కేటుగాళ్లు విషంగా మారుస్తున్నారు. అప్రమత్తమైన ప్రభుత్వం కల్తీ పాల తయారీపై నిఘా పెట్టి ఉక్కుపాదం మోపుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకు రాచకొండ కమిషనరేట్, యాదాద్రి భువనగిరి జోన్ ఎస్ఓటీ పోలీసులు నిర్వహించిన దాడుల్లో దాదాపు 13 చోట్ల అక్రమాలు బయటపడ్డాయి. గతంలో అనేకసార్లు పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అరెస్ట్ చేసిన ఘటనలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా కల్తీ పాలను గుట్టు చప్పుడు కాకుండా పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు.

**కల్తీపాల తయారీ ఇలా..**

కేటుగాళ్లు యూరియా, డిటర్జంట్ పౌడర్, బేకింగ్ సోడా, రిఫైండ్ ఆయిల్, కొన్ని రకాల కెమికల్స్‌తో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాల తయారు చేయడానికి నీటిలో 5 కిలోల యూరియాను కలుపుతారు. దీంతో పాలు తెల్లగా మారుతాయి. దానికి 250 గ్రాముల డిటర్జెంట్, కొంచెం రిఫైండ్ ఆయిల్ కలుపుతారు. కెమికల్‌తో తయారు చేసిన పాలలాగ వాసన వచ్చే తెల్లటి పౌడర్‌ను కూడా మిక్స్ చేస్తారు. ఇలా తయారు చేసిన 40 లీటర్ల ద్రవంలో 60 లీటర్ల పాలు కలిపి 100 లీటర్ల కల్తీ పాలు తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన పాలను గుర్తించడం సామాన్యులకు అసాధ్యమనే చెప్పాలి. జిల్లాలోని భువనగిరి, బొమ్మలరామారం, బీబీనగర్, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్ మండలాలు కల్తీ పాలకు అడ్డాగా మారడానికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అతి చేరువలో ఉండడమే ప్రధాన కారణమని పోలీసులు చెబుతున్నారు. రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకపోవడంతో వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతోంది. కల్తీ పాలను హైదరాబాద్‌కు తరలించిన అనంతరం స్వీట్‌హౌజ్‌లు, హోటళ్లు, గృహ సముదాయలకు సైతం సరఫరా చేస్తున్నారు.

**ప్రాణాంతక వ్యాధులు..**

కల్తీ పాల పేరు చెబితేనే జనం బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్నవారైతే వణికిపోతున్నారు. కల్తీ పాలతో తమ పిల్లల ఆరోగ్యం ఎలా ఉంటుందోనని తల్లులు ఆందోళన చెందుతున్నారు. పౌష్టికాహారంగా భావించిన పాలు కల్తీ కావడంతో ఏమి చేయాలో పాలుపోవడం లేదు. కల్తీ పాలతో చిన్న పిల్లలతో పాటు పెద్దలు కూడా అనారోగ్యానికి గురవుతున్నారు. హైడ్రోజన్ ఫెరాక్సైడ్, ఫార్మాల్డిహైడ్, సుక్రోజ్, నూనె, యూరియా, సర్ఫ్, బేకింగ్ సోడా, యూరియా, పాల పొడి లాంటి రసాయన పదార్థాలను

మిగతా 3లో



# పార్లమెంట్‌లో జరిగింది దురదృష్టకరమైన ఘటన

## ప్రధాని మోదీ

**టీ మీడియా, డిసెంబర్ 17, న్యూఢిల్లీ:**

పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. కొందరు యువకులు పార్లమెంట్‌లో చొరబడి గందరగోళం సృష్టించడం దురదృష్ణకరమైన, ఆందోళనకరమైన ఘటనగా ఆయన అభివర్ణించారు. ఈ ఘటన తీవ్రతను ఏమాత్రం తక్కువ అంచనా వేయకూడదని అన్నారు. ఘటన తీవ్రత దృష్ట్యానే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దీనిపై సీరియస్‌గా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వాటి వెనుక ఉన్న అంశాలు, ప్రణాళికలను అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో.. వాటికి పరిష్కారాన్ని కనుగొనడం కూడా అంతే ముఖ్యమని ప్రధాని మోదీ అన్నారు. పరిష్కారం కోసం అందరూ ఓపెన్ మైండ్‌తో ఆలోచన చేయాలని సూచించారు. ఇలాంటివి జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ వివాదాలు, ప్రతిఘటనలకు దూరంగా ఉంటే బాగుంటుందని పేర్కొన్నారు. కాగా, 2001 డిసెంబర్ 13న పార్లమెంట్‌పై ఉగ్రవాదుల దాడి జరిగింది. సరిగ్గా 22 ఏళ్ల తర్వాత అదే రోజున అంటే 2023 డిసెంబర్ 13న ఆరుగురు యువకులు పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనకు పాల్పడ్డారు. ఇద్దరు పార్లమెంట్ లోపల, ఇద్దరు పార్లమెంట్ వెలుపల కలర్ గ్యాస్ డబ్బాలతో హంగామా చేశారు. కాసేపు గందరగోళం సృష్టించారు. పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.



# రఘురాం రాజన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ.

**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్:**

సీఎం రేవంత్ రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి వెళ్లిన రఘురాం రాజన్ కు రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరి మధ్య రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలతోపాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై రఘురాం రాజన్ రేవంత్ కు పలు సూచనలు చేసినట్లు తెలిసింది. ఇదిలాఉంటే.. రఘురాం రాజన్ గతంలో కేంద్ర ఆర్థికశాఖ సలహాదారుగా పనిచేశారుతెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిసారించింది. ఈ క్రమంలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకెళ్తున్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంపును అమల్లోకి తీసుకొచ్చారు. మిగిలిన పథకాల అమలుకోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో మంత్రులు, అధికార యంత్రాంగం నిమగ్నమైంది. అయితే, ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక పరిస్థితి, రాబడి, వ్యయాలు తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ క్రమంలో పథకాల అమలుకు నిధుల కేటాయింపు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలుపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కేంద్రీకరించారు. ఈ క్రమంలో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# బొగ్గు ఫ్యాక్టరీలో పేలుడు

**9 మంది మృతి**

**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**టి మీడియా, డిసెంబర్ 16,నాగ్‌పూర్:**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న ఓ ఫ్యాక్టరీలో ఆదివారం (డిసెంబర్ 17) పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకెళ్తే.. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని బజార్‌గావ్ ప్రాంతంలో ఉన్న సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్‌లో ఆదివారం ఉదయం దాదాపు 9.30 గంటలకు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా.. తీవ్రంగా గాయపడిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమయంలో 12 మంది మాత్రమే ఫ్యాక్టరీలో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసు బృందం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. బొగ్గు బ్లాస్టింగ్ కోసం సోలార్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలోని కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో పేలుడు పదార్థాలను ప్యాకింగ్ చేస్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దేశం రక్షణ విభాగానికి పేలుడు పదార్థాలు, ఇతర రక్షణ పరికరాలు సరఫరా చేయడంలో కంపెనీ కీలకంగా వ్యవహరిస్తుంది. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని నాగ్‌పూర్ (రూరల్) పోలీసు సూపరింటెండెంట్ హర్ష్ పొద్దార్ తెలిపారు.ప్రయాణికులతో వెళ్తున్న బస్సుకు విడిపోయిన వెనుక టైర్లు.. టైర్లు లేకుండానే రోడ్డుపై పరుగులు తీసిన బస్సు

రోడ్డుపై వెళ్తున్న బస్సు వెనుక చక్రాలు ఊడిపోవడం కలకలం రేపింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటన తమిళనాడు రాష్ట్రంలోని సేలం సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. సేలం ఎడప్పాడి సమీపంలోని వెల్లండి వలసకు చెందిన విజయన్ ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం సేలం కొత్త బస్ స్టేషన్ నుంచి ఎడప్పాడికి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు వెనుక చక్రాలు ఊడిపోయాయి. దీంతో అరియలూర్ సమీపంలో బస్సు ముందు భాగం ఒక్కసారిగా పెద్ద శబ్ధంతో అదుపుతప్పి కొద్ది దూరం వెళ్లింది. బస్సు వెనుక యాక్సిల్ విరిగిపోవడం వల్లనే వెనుక వైపు టైర్లు ఊడిపోయాయి. టైర్లు లేకుండానే బస్సు కొద్ది దూరం వెళ్లింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులంతా భయాందోళలకు గురై కేకలు వేయసాగారు. వెంటనే డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.



# అదానీ చేతికి 'ఐఎఎన్ఎస్' న్యూస్ ఏజెన్సీ

**మెజారిటీ వాటా స్వాధీనం**

**టి మీడియా, డిసెంబర్ 17,న్యూఢిల్లీ:**

భారత మీడియా కార్పొరేట్ గుత్తాధిపత్యంలోకి వెళ్లిపోతో0ది. అంబానీ, అదానీలు పోటా పోటీ గా కొనుగోళ్లు చేస్తున్నాయి. అదానీ గ్రూపు మీడియా రంగంలో తాజాగా ఐఎఎన్ఎస్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ న్యూస్ ఏజెన్సీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేసి స్వాధీనం చేసుకుంది. ఇదే విషయాన్ని అదాని ఎంటర్‌ప్రైజెస్ శనివారం రెగ్యూలేటరీ సంస్థలకు వెల్లడించింది. గతేడాది మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే క్వింటిలియన్ బిజినెస్ మీడియాను కొనుగోలు చేసి మీడియా రంగంలోకి ప్రవేశించిన అదాని.. ఇటీవల ఎన్‌డిటివిని ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఎన్‌డిటివిలోని 65 శాతం మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది. తాజాగా అదానీ గ్రూప్‌నకు చెందిన ఎఎంజి మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా 50.50 శాతం వాటాను కొనుగోలు చేసింది. కాగా.. ఎంత మొత్తానికి ఈ వాటాను స్వాధీనం చేసుకున్న విషయం వెల్లడించకపోవడం గమనార్హం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐఎఎన్ఎస్ ఆదాయం రూ.11.86 కోట్లుగా నమోదయ్యింది. తాజా ఒప్పందంతో ఇకపై ఐఎఎన్ఎస్ కార్యకలా పాలు, నిర్వహణ వ్యవహారాలను ఎఎంఎన్ఎల్ చూడనుంది. ఆ సంస్థలో కొత్త డైరెక్టర్లను నియమించనుంది. మరోవైపు డిస్నీ ఇండియాను స్వాధీనం చేసుకోవడానికి ముకేష్ అంబానికి చెందిన రిలయన్స్ ఇండిస్టీస్ వేగంగా కసరత్తు చేస్తోంది. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, డిస్నీ హాట్‌స్టార్ ఇండియా సంస్థల విలీనానికి సంబంధించి చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై ఇరు సంస్థలు ఓ అవగాహనకు రాగా.. వచ్చే ఏడాది జనవరి నాటికీ విలీన ప్రకటన వెలువడే అవకాశం ఉందని రిపోర్టులు వస్తోన్నాయి. ఒప్పందం ఖరారు అయితే డీస్నిలో రిలయన్స్ వాటా 51 శాతానికి చేరుకుంటుంది.ప్రస్తుతం డిస్నీకి చెందిన స్టార్ ఇండియాకు 77 న్యూస్, ఎంటర్‌టైన్‌మెంట్ ఛానళ్లు ఉండగా.. వయాకామ్‌కు 38 ఛానళ్లు ఉన్నాయి. డిస్నీకి డిస్నీ హాట్‌స్టార్, రిలయన్స్‌కు జియో సినిమా స్ట్రీమింగ్ వేదికలు ఉన్న విషయం తెలిసిందే.



# పేపర్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

**టీ మీడియా, డిసెంబర్ 17, న్యూఢిల్లీ :**



తూర్పు ఢిల్లీ మయూర్ విహార్ ఫేజ్ 1 ప్రాంతంలోని ఓ పేపర్ గోడౌన్‌లో ఆదివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. పేపర్ గోడౌన్‌లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలానికి హుటాహుటిన అగ్నిమాపక యంత్రాలను తరలించారు. అగ్నిప్రమాదానికి కారణాలేంటనేది ఇంకా తెలియరాలేదని ఈ ఘటనలో ఎవరూ గాయపడిన సమాచారం రాకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న 23 అగ్నిమాపక యంత్రాలను మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. పేపర్ గోదాము నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ ఆవరించింది. అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సిఉంది.



# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశం

**టీ మీడియా, డిసెంబర్ 17, గోదావరిఖని :**

ఎన్టిపిసి పట్టణ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ముఖ్య సమావేశం ఆదివారం స్థానిక మేడిపల్లి చౌరస్తా ఎన్టిపిసి సాయి సేవ సమితి లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమ కారులు మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రి వర్యులు అసెంబ్లీలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కు రామగుండం నియోజకవర్గం ఎన్టిపిసి పట్టణ మలిదశ ఉద్యమకారులు స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలియడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి మలిదశ ఉద్యమకారులు ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, పొన్నం విజయ్ గౌడ్, వీర లాల్,ఓల్లాల మల్లేశం,మడుపు వంశీ, చింతల సత్యం, ఎర్రోళ్ల కుమార్, మామిడాల శంకర్, తోట సురేష్,గుండెటి కిషోర్,కంది సతీష్,రంగు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బీచ్‌లో స్నానానికి వెళ్లిన ట్రిపుల్ ఐటీ విద్యార్థి మృతి

- నలుగురిని కాపాడిన మెరైన్ పోలీసులు

**టీ మీడియా, డిసెంబర్ 17, అమరావతి :**



సముద్రపు స్నానానికి వెళ్లిన విద్యార్థుల్లో ఒకరు అలలకు కొట్టుకుపోగా మరో నలుగురిని పోలీసులు కాపాడిన ఘటన కృష్ణా జిల్లాలో చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం నూజివీడు ట్రిపుల్ ఐటీ కి చెందిన ఐదుగురు విద్యార్థులు మచిలీపట్నం తాళ్లపాలెం బీచ్‌లో స్నానానికి వెళ్లారు. అదే సమయంలో వచ్చిన పెద్ద అలలకు ఐదుగురు విద్యార్థులు కొట్టుకుపోయారు. గమనించిన మెరైన్ పోలీసులు వెంటనే స్పందించి నలుగురు విద్యార్థులను సురక్షితంగా కాపాడారు. అయితే వీరిలో తోకల అఖిల్ అనే విద్యార్థి గల్లంతయ్యాడు. పోలీసుల గాలింపులో అఖిల్ మృతదేహం మంగినపూడి బీచ్‌లో లభ్యమయ్యింది. మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

- తూడి మేఘ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు ప్రారంభోత్సవం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రం పానగల్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని మేఘరెడ్డి దంపతులు వేద పురోహితుల వేదమంత్రోచ్చారణలన మధ్య గోమాతలతో క్యాంపు కార్యాలయంలోకి వెళ్లి వాస్తు పూజలు నిర్వహించారు. ఈ పూజలు కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు బోయ మురళి, మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ , అక్కిం యాదగిరి, తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పార్థివ దేహానికి నివాళి

- మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 17, వనపర్తి బ్యూరో :**

వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన రొయ్యల శివన్న కూతురు ఉమా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి చిన్నారెడ్డి వారి స్వగ్రామమైన పెద్దగూడెం వెళ్లి ఉమాదేవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అలాగే వారి తల్లిదండ్రులకు ఓదార్చి నేడు జరగలిసిన కార్యక్రమాలకు కావలసిన ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి మండలం పెద్దగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది.



# పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించాలి

**టీ మీడియా, డిసెంబర్ 17, వనపర్తి బ్యూరో :**

పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. సమగ్ర శిక్ష పాఠశాల విద్యాశాఖ పక్షాన వచ్చే నెలలో జాతీయ స్థాయిలో జరిగే కళా ఉత్సవ్ పోటీలకు 2డి దృశ్య కళ (విజువల్ ఆర్ట్ 2డి)విభాగంలో ఎంపికైన యన్.అక్షరను సాహితీ కళా వేదిక ప్రతినిధులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలలో పుట్టుకతో సహజంగా వచ్చే సృజనాత్మకతను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని అభిప్రాయ పడ్డారు. కళల వల్ల ఏకాగ్రత పెరగడమేగాక మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని,చిన్నతనం నుంచే వాటిపై ఆసక్తిని పెంపొందించడం వల్ల భవిష్యత్తులో మరింత ప్రతిభను సాధించేందుకు అవకాశం ఉంటుందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. జనవరి 9 నుండి 12వరకు ఢిల్లీలో జరిగే ఈ పోటీలలో పాల్గొనబోతున్న కుమారి అక్షరను ఆమె స్వగృహంలో కళా వేదిక సభ్యులు శాలువ,జ్ఞాపికలతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో కవి జనజ్వాల, ప్రధానోపాధ్యాయులు యస్.చంద్ర శేఖర్, మద్దిలేటి, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, రవీందర్ గౌడ్, లావణ్య, నిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలాఖరు అదనపు వంతెన నిర్మాణ పనులపూర్తి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశం

**టీ మీడియా, డిసెంబర్ 17,భద్రాచలం :**



వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని చెప్పారు వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో 65 కోట్లు విడుదల కాగా 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు. పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చేయొద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఎన్ హెచ్ ఈ ఈ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్ద ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలు ఆత్మ గౌరవానికి పట్టం కట్టారు

- ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి

**టీ మీడియా, డిసెంబరు 17, వనపర్తి బ్యూరో :**

ఆత్మ గౌరవానికి, అహంకారానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆత్మగౌరవానికి పట్టం కట్టారని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే అధికార నివాసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలలో అభివృద్ధి మాటున అవినీతి, భూ కబ్జా పై విచారణ జరిపి దుర్వినియోగమైన ప్రజాధనాన్ని ప్రజలకు పంచుతామన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన బినామీ వ్యక్తుల పేర్ల పై దాదాపు వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తెలంగాణ వివిధ శాఖల ద్వారా చేప్పట్టిన అభివృద్ధి పనుల్లో అవినీతిని విచారణ జలిపి బట్టబయలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రిటర్న్ గిఫ్ట్ లకు సిద్ధంగా ఉండాలన్నారు. వనపర్తి నియోజకవర్గం ప్రజలు అహంకార నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టినట్టుగా ప్రజా తీర్పు ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ప్రజాభవన్ గా నామకరణం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి వారం ప్రజాభవన్ లో ప్రజల



సమస్యలను పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి, వార్డులో, గ్రామంలో గుడ్ మార్నింగ్ వనపర్తి పేరు పై పర్యటించి ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి పనులను చేపడతామన్నారు. మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్, కౌన్సిలర్ సత్యం సాగర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకు జనవరి 12న ఛలో పార్లమెంట్

- విపి సాను, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు

**టి మీడియా, డిసెంబర్ 17, ఖమ్మం :**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు డిసెంబర్ 17,18 తేదీల్లో రెండు రోజులు పాటు ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు విపి సాను, వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల ప్రారంభ సభలో విపి సాను మాట్లాడుతూ దేశంలో విద్యారంగ పరిరక్షణకు, విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ చదువు,అందరికీ ఉపాధి కల్పించాలని, జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరిస్తున్నారనీ అన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయోద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్, విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం,వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కిస్తూ మొద్దు బారుస్తున్నారని అన్నారు. ఎన్ ఎన్ టిఏ వంటి సంస్థలను రద్దు చేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ ద్వారా నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా, బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు.

# విషాదాన్ని ఊహించని విద్యార్థులు

- రాకాసి అలల్లో చిక్కుకుని

**టి మీడియా, డిసెంబర్ 17, తాళ్లపాలెం:**



కృష్ణాజిల్లా మచిలీపట్నం తాళ్లపాలెం బీచ్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం కావటంతో నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఉదయాన్నే సరదాగా మచిలీపట్నం బీచ్?లో స్థానం చెయ్యటానికి వెళ్లారు. ఎంజాయ్ చేద్దాం అని వచ్చిన విద్యార్థులకు కాసేపు గడవకుండానే ఆ సరదా విషాదంగా మారింది. నీటిలో దిగిన కొద్దిసేపటికే సముద్రపు అలలు పెద్ద ఎత్తున ఎగసి పడుతు వుండటంతో మొత్తం ఐదుగురు విద్యార్థులు అలల్లో చిక్కుకుపోయారు. ఈత కొట్టే అవకాశం కూడా లేనంత అలల తాకిడికి గురయ్యారు. ఈ క్రమంలో లోపలకు లాక్కుపోతున్న అలల నుండి బయటపడ్డారు ఇద్దరు పిల్లలు. మరో ఇద్దరు సముద్రంలోకి కొట్టుకుపోతుండగా వారిని మెరైన్ పోలీసులు గమనించారు. వెంటనే రంగంలోకి దిగి ఆ ఇద్దరు విద్యార్థులను రక్షించారు. దీంతో వారి ప్రాణాలు నిలబడ్డాయి. సముద్రానికి వెళ్ళిన మొత్తం ఐదుగురిలో నలుగురు అతి కష్టం మీద సురక్షితంగా బయటపడగా మారో వ్యక్తి సముద్రంలో కొట్టుకుని పోయాడు. ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఎగసిపడిన అలల కింద చిక్కుకొని కొట్టుకుపోయిన అఖిల్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు మెరైన్ పోలీసులు. ఎంత వెతికినా సముద్రంలో గల్లంతైన విద్యార్థి దొరకలేదు. దీంతో ఆ బాలుడి తల్లి తీవ్రమైన పుత్రశోకంలో ఉన్నారు. చేతికి అందివచ్చిన బిడ్డ మృత్యువు ఒడి

# రెండు చోట్ల ఓటుపై స్పందించిన నాగబాబు

**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్:**



రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓటు హక్కు వివాదం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు వైసీపీ, టీడీపీ, జనసేన ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. దొంగ ఓట్ల వ్యవహారం ఏపీ నుంచి ఢిల్లీ వరకు చేరింది. ఈ క్రమంలోనే.. ఏపీలో జనసేన నేత నాగబాబు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవడం.. ఈ అంశంలో వైసీపీ విమర్శలు చేయడం ఏపీ రాజకీయాలను మరింత హీటెక్కించింది. ఓటు హక్కు కోసం నాగబాబు దరఖాస్తు చేయడంపై వైసీపీ నేతలు పలు ఆరోపనలు చేశారు. తెలంగాణలో ఓటు వేసిన నాగబాబు.. ఏపీలో కూడా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారనంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. రెండు చోట్ల ఓటు ఎలా వేస్తారని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ వ్యవహారంపై జనసేన నేత నాగబాబు స్పందించారు. తాను తెలంగాణ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోలేదని నాగబాబు తెలిపారు. ఓటు వ్యవహారం వివాదమవుతుందనే ఉద్దేశంతోనే తెలంగాణ ఎన్నికల్లో ఓటు వేయలేదని స్పష్టంచేశారు. అంతేగాక ఎన్నికల వ్యవస్థపై తనకు గౌరవం ఉందన్నారు. హైదరాబాదులో ఉన్న ఓటును రద్దు చేసుకున్నానని నాగబాబు తెలిపారు. తనకు రాజకీయ పదవులపై ఆసక్తి లేదని నాగబాబు స్పష్టంచేశారు. ఎంపీగా పోటీ చేస్తా అనేది ప్రచారం మాత్రమేనని.. తెలిపారు. తనకు రెండు ఓట్లు ఉన్నాయన్నది అవాస్తవమని.. తన ఓటును మంగళగిరికి మార్చుకుంటున్నానని నాగబాబు వివరించారు. వైనాట్ వైసీపీ జీరో.. అనేదితమనినాదమన్నారు. ఇదే విషయంపై నిన్న వైసీపీ నేత, మంత్రి అంబటి రాంబాబు.. జనసేన నేత నాగబాబుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఓటు వేశాక.. ఏపీకి మార్చుకోవడం అనైతికం అన్నారు. ఈ కామెంట్లపై స్పందించిన నాగబాబు ఎలక్షన్ స్పిరిట్ కొనసాగిస్తానంటూ కౌంటర్ ఇవ్వడం.. ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మావోయిస్టుల దాడి.. ఎస్ఐ మృతి

**టి మీడియా, డిసెంబర్ 17,సుక్మా :**



చత్తీస్‌గడ్‌లో మావోయి స్టులు సీఆర్‌పీఎఫ్ జవాన్లపై ఆదివారం ఉదయం దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో ఎస్ఐ సుధా కర్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం సుక్మా జిల్లాలోని బెద్రెలో వారాంతపు అంగడి లో సీఆర్‌పీఎఫ్ జవాన్లపై మావోయిస్టులు దాడిచేశారు.ఎస్ఐ సుధాకర్ రెడ్డి అక్కడి కక్కడే చనిపోగా కానిస్టేబుల్ రాము తీవ్రంగా గాయప డ్డారు.ఆదివారం ఉదయం ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుం దని,సుక్మా జిల్లా పోలీసులు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు.గాయపడిన రాముకు జవాన్లు ప్రాథ మిక చికిత్స అందించారని..అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో బెద్రెలోని ఆస్పత్రికి తరలించా మన్నారు.

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- కార్తీక్ భజరంగ్ దళ్

**టీ మీడియా, డిసెంబర్ 17, జవహర్ నగర్ :**



యువత రక్తదానంలో ముందుండాలని, రక్తదానం మరొకరి జీవితంలో ప్రాణదానంతో సమాన మని జవహర్నగర్ భజరంగ్ దళ్ ఇంచార్జి కార్తీక్, శ్రీకాంత్ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ కార్పొరేషన్లో శౌర్యాదివాసు పురస్కరించుకొని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ్ కుమారస్వామి హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తదానం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. సుమారు 80మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీతా, బజరంగ్ దళ్ నాయకులు మహంకాళి విభాగ్ ఇంచార్జి శ్రీకాంత్, కార్కీ, నవీన్, చరణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తాళాలు పగలగొట్టి అంగన్వాడి కేంద్రాలు స్వాధీనం

**టి మీడియా, డిసెంబర్ 17,తాడికొండ (గుంటూరు) :**

మండలంలో ఆదివారం ఉదయం నుండి సచివాలయ సిబ్బందితోపాటు అంగన్వాడీ సూపర్వైజర్లు కలిసి తాళాలను పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. కేంద్రంలోని స్టాక్ ను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. సోమవారం నుండి స్టాక్ ను ఆనిమేటరు డ్వాక్రా గ్రూపుల వారితో లబ్ధిదారులకు అందజేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో 69 కేంద్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు.

# బోల్తాపడ్డ ఆర్‌టిసి బస్సు : పలువురికి గాయాలు

**టి మీడియా, డిసెంబర్ 17,చల్లపల్లి (కృష్ణా) :**



మండలం మేకవారిపాలెం సమీపంలో ఆదివారం ఉదయం అవనిగడ్డ నుండి విజయవాడకు వెళుతున్న ఆర్టీసీ బస్సు పంట బోధిలోకి దూసుకుపోయి బోల్తా కొట్టడంతో పలువురికి గాయాల య్యాయి. గాయపడినవారిని ప్రధమ చికిత్స నిమిత్తం 108 ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్, ఎస్సై చినబాబు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఘటనా స్థలిని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ %ా% ప్రమాదకరంగా ఉన్న రోడ్లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిత్యం ఎంతోమంది గాయపడుతున్నా ఈ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. తక్షణమే రోడ్లు అభివఅద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డీఎం మాట్లాడుతూ %ా% ఆర్టీసీ బస్సు కండిషనులోనే ఉందని, ప్రమాదానికి కారణాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

- బాధిత కుటుంబానికి చేయూత

**టి మీడియా, డిసెంబర్ 17,మల్హర్ రావు :**



ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అన్ని తానై వైద్యులచే మెరుగైన వైద్యం అందించేలా కృషి చేసిన రాష్ట్ర ఐటి వ రి శ్ర మ ల, శా న న న భ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మంథని మండలంలోని గుంజపడుగు గ్రామనికి చెందిన గుర్రం సతీష్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుండి పడిపోగా కుటుంబ సభ్యులు శ్రీధర్ బాబు తెలియజేయగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ చేయించి వైద్యులచే మెరుగైన వైద్యం అందించేలా కృషిచేసిన దుద్దిళ్లకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సతీష్ హాస్పిటల్ నుండి క్షేమంగా డిశ్చార్జ్ కాగా అంబులెన్స్ ఏర్పాటు చేసి క్షేమంగా ఇంటికి చేరేలా చేసినట్లుగా తెలిపారు.



## క్రీడలతో ప్రపంచ గుర్తింపు పొందాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 17, వనపర్తి బ్యూరో :**
క్రీడల్లో రాణిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, భవిష్యత్తుకు ఉన్నత మార్గాలను ఏర్పాటు చేసుకోవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్లో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన, హాకీ, ఫుట్బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు.మూడు రోజులపాటు జరిగే పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల నుంచి అండర్ 17 హాకీ విభాగంలో 400 మంది బాలురు, బాలికలు.. అండర్ 14 విభాగంలో 200 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు సంబంధించి, పాఠశాలలకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని గతాన్ని తవ్వకుండా ముందుచూపుతో పనిచేసుకుంటూ పోతేనే సమస్యలను పరిష్కరించగలుగుతామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో తన ఇంతవరకైనా తగ్గి వనపర్తి నియోజకవర్గం లో నడిపించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వనపర్తి మండల ఎంపీపీ కిచ్చారెడ్డి, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఫిజికల్ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, సుధీర్ కుమార్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు బ్రహ్మం సత్యం వెంకటేష్ పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తన ఉద్యోగం తనకు ఇప్పించాలని సిఎంను వేడుకుంటున్న పద్మ

**టి మీడియా, డిసెంబర్ 17, రామగుండం:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన హెూంగార్డ్ పద్మ 2016 లో తమ సమస్యల పరిష్కారం కోసం చేసిన ధర్నాలో పాల్గొంది.అందుకు పర్యావసానంగా ఉద్యోగం కోల్పోయింది.అనేక కేసులు తనపై పెట్టడంతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది.భర్త వదిలేయడంతో ముగ్గురు పిల్లల పోషణ కష్టం అవడంతో సిఎం తన సమస్య పరిష్కరించి తిరిగి ఉద్యోగం ఇప్పించాలని వేడుకుంటుంది.





## సర్పంచ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన యువకులు

**టీ మీడియా, డిసెంబరు 17, వనపర్తి బ్యూరో :**
మండలం చీకరు చెట్టు తండా గ్రామానికి చెందిన పలువురు యువకులు గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొంతకాలం కొత్త వారికి ఎవరికీ అవకాశం ఉండదని స్థానిక నాయకుల ప్రమేయం మేరకే చేరికలు ఉంటాయనీ ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ నుంచి వార్డు సభ్యుడు శంకర్ నాయక్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, కార్యకర్తలు రాజు, మనోజ్, భీముడు, తులసిరాం, రవి నాయక్, శివ, సురేష్, లతోపాటు పలువురు పార్టీలో చేరారు.



## బార్బర్ షాప్ బాధితుడికి ఆర్థిక సహాయం

- అందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**టీ మీడియా, డిసెంబరు 17, వనపర్తి బ్యూరో :**
జీవనో పాది కోసం వనపర్తి పట్టణంలోనీ గాంధీచౌక్లో బార్బర్ షాప్ ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ యువకుడి దుకాణం షార్ట్ సర్క్యూట్ వలన కాలి బూడిదైపోయింది.విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదివారం సాయంత్రం బాధితుడు రాజు షాపును సందర్శించి షార్ట్ సర్క్యూట్ కు కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత యువకుడికి తక్షణ సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు చందర్ తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు

**టీ మీడియా, డిసెంబర్ 17, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రొయ్యల శివన్న కూతురు ఉమా దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి వారి నివాసనికి వెళ్లి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు అర్పించి వారి తల్లిదండ్రులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్- ఎంఐఎం మధ్య పాత పొత్తు

- అక్బరుద్దీన్, రేవంత్ మాటల్లో ఆంతర్యమేంటి..?

**టి మీడియా, డిసెంబర్ 16, హైదరాబాద్:**
ఇన్నాళ్లూ కారులో తిరిగిన గాలిపటం.. ఇప్పుడు హస్తం పార్టీ చేతుల్లోకి వెళ్తోందా? ఎన్నికల ముందు వరకు ఒక లెక్క.. ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టుగా కాంగ్రెస్, ఎంఐఎం మధ్య కొత్త బంధం ఏర్పడబోతోందా? ఇదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. ఫలితాలు వచ్చి రెండు వారాలు కూడా కాలేదు. ఇంతలోనే ఈ రాజకీయ మార్పులేంటి? రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని చెబుతుంటారు. అలాంటి పరిస్థితులే తెలంగాణ రాజకీయాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు సవాళ్లు- ప్రతి సవాళ్లతో హీట్ పుట్టించిన కాంగ్రెస్-ఎంఐఎం మధ్య పాత పొత్తు.. కొత్తగా పొడిచిందా అన్న చర్చ మొదలైంది. ఎన్నికల ప్రచారాల్లో ఈ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు



తిట్టి పోసుకున్నాయి. కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవకూడదనే రేంజ్‌లో ఎంఐఎం పనిచేసింది. కాంగ్రెస్ సైతం ఎంఐఎంపై అదేస్థాయిలో మండిపడింది. కానీ అవన్నీ మర్చిపోయి ఇప్పుడు స్నేహహస్తం అందుకుంటున్నాయి ఈ రెండు పార్టీలు.మొన్నటికి మొన్న ప్రొటెం స్పీకర్ ఎన్నిక అందరినీ ఆశ్చర్యపరిస్తే.. ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌పై సమీక్ష చేస్తున్నప్పుడు అక్బరుద్దీన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పక్కనే కూర్చోబెట్టుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య మిత్రబంధం ఏర్పడిందనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే తాము గ(ప్రభుత్వంతఎలా నడుచుకున్నామో.. ఇప్పుడూ అలాగే ఉంటామంటున్నారు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ. అభివృద్ధికి సహకరిస్తామంటూ అసెంబ్లీ ముఖంగా ప్రకటించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ బంధాన్ని బలపడేలా వ్యాఖ్యలు చేశారు. మిత్రులు అంటూ ఎంఐఎం పార్టీని సంబోధించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి నేరుగా మద్దతు ఇవ్వకపోయినా.. తాము ప్రభుత్వం పక్షానే ఉన్నామనే సంకేతాలు పంపేలా వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది.

## మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

- బాధిత కుటుంబానికి చేయూత

**టి మీడియా, డిసెంబర్ 17,మల్హర్ రావు :**
ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అన్ని తానై వైద్యులచే మెరుగైన వైద్యం అందించేలా కృషి చేసిన రాష్ట్ర ఐటి పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మంథని మండలంలోని గుంజపడుగు గ్రామనికి చెందిన గుర్రం సతీష్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుండి పడిపోగా కుటుంబ సభ్యులు శ్రీధర్ బాబు తెలియజేయగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ చేయించి వైద్యులచే మెరుగైన వైద్యం అందించేలా కృషిచేసిన దుద్దిళ్లకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సతీష్ హాస్పిటల్ నుండి క్షేమంగా డిశ్చార్జ్ కాగా అంబులెన్స్ ఏర్పాటు చేసి క్షేమంగా ఇంటికి చేరేలా చేసినట్లుగా తెలిపారు.

## కల్తీ పాల దందా..

**మొదటిపేజీ తరువాయి**
వినియోగించి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడింది. కల్తీ పాలలో కలిపే యూరియా, కెమికల్స్, వంట నూనె వల్ల వాంతులు, విరేచనాలు, కడుపులో తిప్పడం, అల్సర్, గ్యాస్, జీర్ణకోశ, సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. అయితే కల్తీ పాలను దీర్ఘకాలంగా తాగడం వల్ల ప్రాణాంతక క్యాన్సర్, కాలేయం, మెదడు సంబంధిత వ్యాధులతో పాటు ఇతర దుష్ప్రరిణామాలు తలెత్తే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో యాదాద్రి జిల్లాలో కల్తీ పాల తయారీ ఎక్కువ అయిందన్న విషయాన్ని పోలీసులు కూడా అధికారులు అంగీకరిస్తున్నారు. ఎక్కువసార్లు కల్తీ పాల తయారీతో పట్టుబడినవారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తున్నామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కల్తీ పాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొండా సురేఖ

- ఎక్స్‌గ్రేషియా పెంపుపైతొలి సంతకం

**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్:**
తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు ఒకరొకరిగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఆదివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ బాధ్యతలు చేపట్టారు. సచివాలయం నాలుగో అంతస్తులో ఉన్న కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, దేవాదాయ, అటవీ, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు, సిబ్బంది, రాజకీయ ప్రముఖులు కార్యక్రమానికి హాజరై మంత్రిని అభినందిచారు.
అనంతరం అటవీ శాఖ కార్యక్రలాపాలపై తొలి సమీక్షా సమావేశాన్ని మంత్రి సురేఖ నిర్వహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పథకాలు, పనులపై అటవీ సంరక్షణ అధికారి ఆర్.ఎం. డోబ్రియల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్యప్రాణుల దాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా పెంపుపై మంత్రి కొండా సురేఖ తొలి సంతకం చేశారు. ప్రస్తుతం రూ. 5 లక్షలుగా ఉన్న పరిహారం రూ. 10 లక్షలకు ప్రభుత్వం పెంచనుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలో వెలువడుతాయని మంత్రి సురేఖ తెలిపారు. వివిధ కార్యక్రమాలు, ఉత్సవాలకు ఏనుగులను ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకునేందుకు వీలుగా అనుమతిని ఇస్తూ మరో



ఫైల్‌పై కూడా మంత్రి సంతకం చేశారు.తెలంగాణకు హరితహారం ద్వారా ఇప్పటిదాకా జరిగిన పచ్చదనం పెంపు, వచ్చే ఏడాది లక్ష్యాలపై మంత్రి ఆరా తీశారు. కంపా నిధుల సాధన, ఈ పథకం ద్వారా చేపట్టిన పనులను మంత్రి కొండా సురేఖ అడిగి తెలుసుకున్నారు. అటవీ, దేవాదాయ శాఖలో ప్రస్తుత సిబ్బంది, కొత్తగా నియామకాలకు ఉన్న అవకాశాలను అడిగి తెలుసుకున్నారు.తాను నిత్యం అందుబాటులో ఉంటానని, తన పరిధిలోని శాఖల సిబ్బంది, అధికారులు నిజాయితీగా పనిచేయాలని, జట్టుగా పనిచేసి లక్ష్యాలు సాధిద్దామని, పర్యావరణ రక్షణ, పచ్చదనం పెంపుపై అందురూ కార్యసాధకులుగా పనిచేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. త్వరలోనే శాఖల వారీగా పూర్తి స్థాయి సమీక్షా సమావేశాలు చేపడతామని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన పోస్టర్లను ఈ సందర్భంగా మంత్రి ఆవిష్కరించారు.

# సీఐ కాళ్లు పట్టుకున్న అన్నదాత

**రైతు గోడు పట్టని అధికారులు**

**అన్నదాతలు పడుతున్న కష్టాలు**

**టి మీడియా, డిసెంబర్ 17 ,ఉరవకొండ :**
చినుకు జాడ కనిపించదు.. కలిసిరాని కాలం.. దానికి తోడు అధికారుల నిర్లక్ష్యం.. చేసేదీలేక రోడ్డెక్కారు రైతులు. సాగునీటి కోసం తాము చేస్తున్న న్యాయమైన పోరాటానికి సహకరించాలంటూ ఓ అన్నదాత సీఐ కాళ్లు పట్టుకున్నాడు. అనంతపురం జిల్లా విడపనకల్లులో ఈ ఘటన చేసుకుంది. అనంతపురం జిల్లాలో మిర్చి రైతులు ఆందోళన బాట పట్టారు. కంటికి రెప్పలా కాపాడుకున్న పంట నీరు లేక ఎండిపోతుండడం చూసి అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. విడపనకల్లు మండలంలో జి.బి.సి.కెనాల్ కింద వేలాది ఎకరాలలో రైతులు మిర్చి పంటను సాగు చేశారు. పంట ఎదుగుతున్న సమయంలోనే అసలు కష్టాలు మొదలయ్యాయి.
పంట బాగానే ఉంది. సరిగ్గా కాయలు కాసే సమయానికి తుంగభద్ర జలాశయం నుండి జి.బి.సి. కెనాల్ కు వచ్చే నీరు నిలిచిపోవడంతో



దిక్కుతోచని స్థితిలో పడ్డారు అన్నదాతలు. ఉరవకొండ మండలం నింబగల్లు వద్ద నుండి హంద్రీనీవా ద్వారా జి.బి.సికెనాల్ లోకి నీరు విడుదల చేయాలని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా ద్వారా నీటిని గుంతకల్లు బ్రాంచ్ కెనాల్‌లోకి వదిలితే, ఆ నీటితో తమ పంటను కొద్ది వరకు అయినా కాపాడుకుంటామని అధికారులను వేడుకున్నారు. రైతన్నల గోడు పట్టని అధికారులు స్పందించకపోవడంతో విడపనకల్ మండలంలో రైతులు ఆందోళనకు దిగారు.విడపనకల్ మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 42 జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి, రోడ్డుపై బైఠాయించారు అన్నదాతలు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద అన్నదాతలు చేపట్టిన ఆందోళనను విరమించాలని పోలీసులు కోరారు. అయితే నీటిని విడుదల చేయాలని కోరుతూ పోరాటం చేస్తున్న తమకు సహకరించాలంటూ ఉరవకొండ సీఐ ప్రవీణ్ కుమార్ కాళ్లు పట్టుకోవడంతో పోలీసులే చలించిపోయారు. అన్నదాతలు పడుతున్న కష్టాలకు ఈ చిత్రమే తార్కాణంగా నిలిచింది.



## తెలంగాణలో మరోసారి ఐఏఎస్‌ల బదిలీలు

**టి మీడియా, డిసెంబర్ 17,హైదరాబాద్:**
రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అర్వింద్ కుమార్ విపత్తు నిర్వహణశాఖకు బదిలీ అయ్యారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.జలమండలి ఎండీగా సుదర్శన్‌రెడ్డి.వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శిగా క్రిస్టినాఆర్‌అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శిగా కె.ఎస్. శ్రీనివాసరాజుపురపాలకశాఖ ముఖ్య కార్యదర్శిగా దానకిశోర్ నియమితులయ్యారు. ఆయనకు హెచ్ఎండీఏ, సీడీఎంఏ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.జీఏడీ కార్యదర్శిగా రాహుల్ బొజ్జాను నియమించారు. ఆయనకు ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.అటవీ, పర్యావరణశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణి ప్రసాద్‌నునియమించారు. వీరికి ఈపీటీఆర్ఐడైరెక్టర్‌జనరల్‌గాఅదనపుబాధ్యతలుఅప్పగించారు.మహిళాశిశుసంక్షేమ శాఖ కార్యదర్శిగా వాకాటి కరుణని యమితులయ్యారు. వాణిజ్యపన్నులశాఖ కమిషనర్‌గా టి.కె.శ్రీదేవి.నల్గొండ కలెక్టర్ ఉన్న ఆర్.వి.కర్ణన్ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

## 21న కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

**టి మీడియా, డిసెంబర్ 17హైదరాబాద్ :**
సీఎం రేవంత్ రెడ్డిఈ నెల 21వ తేదీన కలెక్టర్లతో కీలక సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి కాన్ఫరెన్స్ ఇదే. ప్రధానంగా ఆరు గ్యారంటీల అమలుతోపాటు భూ రికార్డులతో ముడిపడిన అంశాలు, కౌలు రైతుల గుర్తింపు, కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి పథకాల అమలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ మృతి**

**టీ మీడియా, డిసెంబర్ 17, రాయ్‌పూర్ :**
ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్‌లో జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఎస్ఐ మరణించగా, కానిస్టేబుల్ గాయపడినట్లు పోలీసులు తెలిపారు. సిఆర్‌పిఎఫ్ 165 బెటాలియన్‌కు చెందిన బృందం చేపట్టిన మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో.. జాగర్‌గుండ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో ఉదయం ఈ ఘటన జరిగింది. ఆదివారం ఉదయం ఏడు గంటల సయమంలో సుక్మా జిల్లాలోని జగర్‌గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెద్రెలో ఈ ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని, ఎస్ఐ సుధాకర్ రెడ్డి మరణించారని సీనియర్ అధికారులు తెలిపారు. నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని, భద్రతా సిబ్బంది ఆ ప్రాంతంలో సోదాలు జరుపుతున్నాయని అన్నారు. గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. గత మంగళవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు గాయపడిన సంగతి తెలిసిందే. రెండు రోజుల అనంతరం శుక్రవారం ఛత్తీస్‌గఢ్‌లోని మోహల్లమాన్‌పూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. పది రోజుల వ్యవధిలో ఇది మూడో దాడి ఘటన కావడం గమనార్హం.

